సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన


మొగుళ్లపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ వై.పాలెం అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

● వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మొగుళ్లపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి కుటుంబానికి నేరుగా లబ్ధి చేరవేసిన ఘనత ఆయనదేనని, ఇంకా మెరుగైన పథకాలు అమలు చేసేందుకు జగనన్న సిద్ధంగా ఉన్నారని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మోసపు మాటలతో కాలం వెళ్లదీశారని, 600 హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేక పోయారని విమర్శించారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకొని రాష్ట్రాభివృద్ధికి బాటలు వేద్దామని తాటిపర్తి పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థిగా తాను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోటీ చేస్తున్నామని, తమ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మొగుళ్లపల్లి సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, ఆర్.అరుణాబాయి, పల్లె సరళకుమారి, పెద్దకాపు వెంకటరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

చెవిరెడ్డికి ఘన స్వాగతం


ప్రజలకు అభివాదం చేస్తున్న చెవిరెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, బాలినేని ప్రణీత్‌రెడ్డి

కొమరోలు: వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గిద్దలూరులో శుక్రవారం ఎన్నికల ప్రచారానికి వస్తున్న సందర్భంగా తాటిచెర్లమోటు వద్ద ఆ పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు ప్రణీత్‌రెడ్డిలు తాటిచెర్లమోటుకు చేరుకోగానే భారీ పూలమాలతో స్థానిక జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం పార్టీ జెండాలను చేతపట్టి భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలు, కార్లలో ర్యాలీ చేసుకుంటూ గిద్దలూరు వెళ్లారు. వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, ఎంపీటీసీ సుభాని, తిరుమలరాజు, విశ్వరూపం, మోహన్‌రెడ్డి, రమణరెడ్డి పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

ముండ్లమూరు: మండల కేంద్రం ముండ్లమూరులో రామయ్య కాంప్లెక్సు వద్ద వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయాన్ని శనివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభించనున్నట్లు దర్శి కార్యాలయ ఇన్‌చార్జి నరేంద్రరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యాక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు పాల్గొంటున్నట్లు తెలిపారు.

200 మందికి వైద్య పరీక్షలు

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో పెదకాకాని శంకర కంటి వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. కంటి శస్త్రచికిత్స వైద్య నిపుణులు యోగేష్ ప్రసన్న టీమ్ సభ్యులు 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. 75 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. 40 మందిని శుక్రవారం, మిగిలిన 35 మందిని 31వ తేదీన వైద్యశాలకు చెందిన బస్‌లో తీసుకెళ్లనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపీడీఓ పార్వతి, ఎస్సై నరసింహారావు, చేయూత మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు 'అన్నా' ఎన్నికల ప్రచారం

కొనకనమిట్ల: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తుట్లు మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి తెలిపారు. కాట్రగుంట, తన్నీరువారిపల్లి, పేరారెడ్డిపల్లి, ఓబులరెడ్డిపల్లి, వెంగళపల్లి, గరిమినపెంట, ఏడుబాటివారిపల్లి, పాతపాడు, ఇరసలగుండం గ్రామాల్లో ఎమ్మెల్యే అన్నా ప్రజలను కలిసి సంక్షేమ లబ్ధిని వివరిస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

అఖిల్‌రెడ్డికి బూచేపల్లి నివాళి


అఖిల్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న బూచేపల్లి

దర్శి: హైదరాబాద్ స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతూ గుండెపోటుతో మృతి చెందిన ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకా జనార్దన్‌రెడ్డి కుమారుడు వాకా అఖిల్‌రెడ్డికి దర్శి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నివాళులర్పించారు. వారి నివాసంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అఖిల్‌రెడ్డి తండ్రి వాకా జనార్దన్‌రెడ్డిని మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు మృతునికి నివాళులర్పించారు.


చికిత్స పొందుతూ డయాలసిస్ పేషెంట్ మృతి

మార్కాపురం: మార్కాపురం జిల్లా వైద్యశాలలో గత ఐదేళ్ల నుంచి చికిత్స పొందుతున్న డయాలసిస్ పేషెంట్ జి.పద్మావతి(50) శుక్రవారం మృతి చెందింది. అయితే డయాలసిస్ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆమె చనిపోయిందని కటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ విషయమై వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డిని వివరణ కోరగా గత ఐదేళ్లుగా ఆమె డయాలసిస్ చేయించుకుంటోందని, శుక్రవారం 2 నిమిషాలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినా ఆటోమేటిక్‌గా జనరేటర్ ఆన్ అయిందన్నారు. ఆ సమయంలో 11 మంది పేషెంట్లు డయాలసిస్ పొందుతున్నారని, వారికి ఎటువంటి ఇబ్బంది కలగలేదన్నారు. అనారోగ్య కారణాలతోనే పరిస్థితి విషమించి పద్మావతి మృతి చెందిందని, వైద్యసేవల్లో ఎటువంటి లోపం లేదని స్పష్టం చేశారు.

సీసీ కెమెరాలు తప్పనిసరి

పొదిలి: రెస్టారెంట్లు, హోటళ్లలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై కోటయ్య సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో యజమానులు, ప్రభుత్వ వైన్ షాపుల సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. రెస్టారెంట్లు, హోటళ్లలో మద్యం తాగేందుకు అనుమతించవద్దని, రాత్రి పది గంటలకు మూసివేయాలని స్పష్టం చేశారు.

దిగువమెట్ట చెక్‌పోస్టు వద్ద తనిఖీలు


వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

గిద్దలూరు రూరల్: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని దిగువమెట్ట అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద శుక్రవారం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గిద్దలూరు నుంచి నంద్యాలకు, నంద్యాల నుంచి గిద్దలూరుకు వచ్చే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నారు. అనుమానాస్పదంగా ఉన్న వాహన వివరాలను పూర్తిగా సేకరిస్తున్నామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు.

ముస్లింలకు వైఎస్సార్ సీపీలో ప్రత్యేక స్థానం


ముస్లింలకు అన్నం వడ్డిస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కురిచేడు: వైఎస్సార్ సీపీలో ముస్లింలకు ప్రత్యేక స్థానం ఉందని ఆ పార్టీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లింలు శుక్రవారం ఏర్పాటు చేసుకున్న ఇఫ్తార్ విందుకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఆయన హాజరయ్యారు. శివప్రసాదరెడ్డిని ముస్లింలు గజమాలతో స్వాగతించారు. అనంతరం స్థానిక మసీదుల్లో ఉపవాస దీక్ష విరమణ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింలకు రాజకీయంగా పదవులు అందించి వారిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రిజర్వేషన కల్పించారని గుర్తు చేశారు. ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి వారి ఆర్థిక పురోగతికి తోడ్పాటునందించారన్నారు. నేడు అన్ని రంగాల్లో ముస్లింలు ప్రాధాన్యం పొంది తమ ఉనికి చాటుకున్నారన్నారు. తనకు, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ బూచేపల్లి కోరారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, పార్టీ మండల కన్వీనరు వైవీ సుబ్బయ్య, కురిచేడు, ఎన్ఎస్పీ అగ్రహారం సొసైటీ ప్రెసిడెంట్లు పోతిరెడ్డి నాగిరెడ్డి, ఆరె శ్రీను, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, మహ్మద్ జానీ, షేక్ మౌలాలీ, హుస్సేన్, మస్తాన్‌వలి, కాశింషరీఫ్, నాయబ్‌రసూల్, యాసిన్, మీరావలి, కాశీం, సయ్యద్ హుస్సేన్, సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, బి.మహేష్, ఎంపీటీసీలు కానాల శివారెడ్డి, ఆవుల లక్ష్మివెంకటరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి


తర్లుపాడులో ప్రచారం నిర్వహిస్తున్న కృష్ణచైతన్య, పక్కన నాయకులు

తర్లుపాడు: ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తనయుడు అన్నా కృష్ణచైతన్య కోరారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రం తర్లుపాడులో ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని బ్రహ్మంగారి దేవస్థానం, సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యానుగుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పలువురు యువకులు అన్నా కృష్ణచైతన్య సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిర హనుమారెడ్డి, సర్పంచ్ పి.వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, ఎంపీటీసీ అంకమ్మ, పార్టీ అధ్యక్షుడు మురారి పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే కాల్ చేయండి


పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలిస్తున్న ఆర్వో

దర్శి: పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కమాండ్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని ఆర్వో లోకేశ్వరరావు సూచించారు. మండలంలోని గ్రామీణ ప్రాంత పోలింగ్ కేంద్రాలను పరిశీలించి కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలిచ్చారు. లోకేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పకడ్బందీగా విధులు నిర్వర్తించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. సమస్యలు తెలిపేందుకు 8639370180 నంబర్‌కు ఫోన్ చేస్తే ఆ సమస్య పరిష్కారం చేసి మళ్లీ మీకు ఫోన్ చేసి సమస్య పరిష్కారం చేసినట్లు తిరిగి సమాధానం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ సుజాత పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తరిస్తాం

మార్కాపురం: ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(ఆవోపా) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని నూతన అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మణరావు తెలిపారు. ఆవోపా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను ఇప్పటికే చేస్తున్నామని, వాటిని మరింత విస్తరిస్తామన్నారు. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తామని చెప్పారు. పదో తరగతిలో 560 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. కార్యదర్శిగా జీవీ సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా పీకే మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సీహెచ్‌వీ సుబ్బారావుతోపాటు మరో 20 మందిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రామకృష్ణారావు, ఆదినారాయణ, జీవి రంగారావు, టీవీ సుబ్బారావు వ్యవహరించారు.

అక్రమ మద్యం పట్టివేత

అర్థవీడు (కంభం): మద్యం అక్రమంగా కలిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై అనిత తెలిపారు. మండల కేంద్రం అర్థవీడులో తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అక్రమంగా 19 మద్యం బాటిళ్లు కలిగి ఉండటాన్ని గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకొని మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

పొదిలి: మర్రిపూడి మండలం గుండ్లసముద్రం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు పొదిలి నుంచి 47 మద్యం సీసాలు అక్రమంగా తరలిస్తుండగా శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై కోటయ్య తెలిపారు. నిందితుడి నుంచి 47 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

యర్రగొండపాలెం: మండలంలోని గుర్రపుశాల గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ పి.నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. 200 మద్యం సీసాలు, 12 బీర్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. దాడుల్లో సెబ్ ఎస్సై వై.మోహన్, డీటీఎఫ్ ఎస్సై కృష్ణారావు, కానిస్టేబుల్ ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.